క్లుప్తంగా

ఆలయంలో అన్నదానం

ముదినేపల్లి రూరల్: స్థానిక కైకలూరు రోడ్డులోని రంగాపురం శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో సర్వమాలధారులకు శనివారం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్తీక మాసంలో పలువురు భక్తులు మాలలు ధరించి పూజలు చేస్తుంటారని, వీరి కోసం ప్రత్యేకంగా ప్రతి రోజూ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వేల్పూరి నానాజీ, శౌంఠి కుమారస్వామీ, శీలం రామకృష్ణ, సోమా సత్యనారాయణ, రాజశేఖర్, నాగరాజు, నాగు తదితర అయ్యప్పస్వాములు పాల్గొని పర్యవేక్షణ చేశారు.

అవినీతి నిర్మూలనపై అవగాహన

కనుమూరు(పామర్రు): అవినీతిని సమూలంగా నిర్మూలించేందుకు అందరూ కలిసి పనిచేయాలని యూనియన్‌బ్యాంక్ కురుమద్దాలి శాఖ మేనేజర్ విజయ్‌కుమార్ అన్నారు. కురుమద్దాలి యూనియన్‌బ్యాంక్ పరిధిలోని కనుమూరు లోని జెడ్పీహైస్కూల్‌లో బ్యాంక్ నిర్వహిస్తున్న విజిలెన్సు అవేర్ నెస్ వారోత్సవాల సందర్భంగా శనివారం విద్యార్థులకు అవగాహన సదస్సు, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ పర్యవేక్షణ అన్న అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఇన్‌ఛార్జి హెచ్‌ఎం.వెంకటేశ్వరరావు, స్టాఫ్ సెక్రటరీ యానాదయ్య, పీడీ డి.ఆనంద్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: విద్యార్థులు క్రమశిక్షణగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తోట్లవల్లూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ డి.సుధాకరరావు సూచించారు. వల్లూరుపాలెం జెడ్పీ పాఠశాలలో యూనియన్ బ్యాంక్ విజిలెన్స్ వారోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. అవినీతి నిర్మూలనపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి సుధాకరరావు బహుమతులను అందజేశారు. హెచ్‌ఎం స్వరాజ్యలక్ష్మి, బ్యాంకు సిబ్బంది సంపత్, శేఖర్, పీడీ మణి, నాగబాబు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

పమిడిముక్కల: గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సెలక్షన్స్‌కు తాడంకి హైస్కూల్ నుంచి ముగ్గురు విద్యార్థినులు ఎంపికయ్యారు. కబడ్డీ పోటీలకు బి.మాధవి, 400 మీటర్ల పరుగుపందెంలో బి.ధనప్రియ, 600 మీటర్ల పరుగు పందెంలో బి.వెంకటలక్ష్మి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం యలమంచిలి ప్రసాద్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన పీడీ రవీంద్రబాబును శనివారం హైస్కూల్ జరిగిన కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు, దాత యేనుగ మస్తాన్‌రావు, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థినులకు షూస్, స్పోర్ట్స్ సామగ్రి కొనుగోలుకు మస్తాన్‌రావు ఆర్థిక సాయం అందజేశారు.

డీఎల్‌డీవోకు ఎంపీపీ సత్కారం



గుడివాడరూరల్: గుడివాడ డివిజన్ డీఎల్‌డీవోగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన సుబ్బారావును శనివారం ఎంపీపీ గద్దే పుష్పరాణి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్‌తో కలసి మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఎంపీపీ ఘనంగా సత్కరించి బొకే అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా డీఎల్‌డీవో మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని పంచాయతీల్లో ప్రజలకు మెరుగైన సేవలు అధికారులు, సిబ్బంది అందించేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటానన్నారు. ఎంపీడీవో అనగాని వెంకటరమణ, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గద్దే వెంకటరామాంజనేయులు పాల్గొన్నారు.

మద్యం అధిక ధరకు విక్రయిస్తే చర్యలు

పామర్రు: నిర్ణీత ధరకంటే ఎక్కువకు మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏలూరు ఎక్సైజ్ విజిలెన్స్ సీఐ జె.శ్రీనివాస్ హెచ్చరించారు. మండల పరిధిలోని మద్యం దుకాణాలను ఆయన సిబ్బందితో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏలూరు విజిలెన్స్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ తనిఖీలను నిర్వహించామన్నారు. జురువరం గ్రామంలోని మద్యం షాపులో పని చేసే సేల్స్‌మెన్ పవన్‌కుమార్ మద్యం సీసాలను నిర్ణీత ధరకంటే రూ.10 ఎక్కువ అమ్ముతుండగా అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు. ఇన్‌స్పెక్టర్ జే శ్రీనివాస్, ఎస్‌ఐ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ సుబ్బారెడ్డి, శివాజీ కానిస్టేబుల్ మోహన్ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

ముదినేపల్లి రూరల్: విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా శ్రీహరిపురం యూనియన్ బ్యాంక్ బ్రాంచి ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు శనివారం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. తొలుత బ్యాంక్ మేనేజర్ పి.సురేష్ అవినీతి రహిత సమాజం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డిప్యూటీ మేనేజర్ ఎస్.సాయిరాం, ప్రధానోపాధ్యాయుడు విజయకుమార్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే డీఎన్నార్
- సీసీ రోడ్డు, ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభం

ముదినేపల్లి రూరల్: నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండలంలోని పెదగొన్నూరులో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు మండల పరిషత్ నిధులు రూ.23.5 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు, రూ.19.6 లక్షల నిధులతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి సచివాలయ పరిధిలో ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లోని అంతర్గ రోడ్లు డ్రెయిన్ల నిర్మాణానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో నియోజకవర్గంలో 80 శాతానికి పైగా ఇప్పటికే సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలు పూర్తికాగా మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఇలాంటి అభివృద్ధి పనులను పరిగణలోనికి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగకపోగా సంక్షేమ పథకాలు సైతం పచ్చచొక్కాల వారికే పక్కదారి పట్టి అర్హులైన వారికి అన్యాయం జరిగిందన్నారు. జగనన్న పాలనలో పూర్తి పారదర్శకంగా పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ తాడంకి శిరీష, ఎంపీటీసీ తుమ్మలచర్ల ఏసుబాబు, సొసైటీ అధ్యక్షుడు శ్రవణం పూర్ణచంద్రరావు, ఉప సర్పంచ్ గుబిలి భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు మోత్రు ఏసుబాబు, శీలం రామకృష్ణ, కోమటి విష్ణువర్ధన్, బొర్రా శేషుబాబు, ఈడే వెంకటేశ్వరరావు, కోటప్రోలు సుబ్బారావు, అల్లాభక్షు, గంటా కోటేశ్వరరావు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పెదగొన్నూరులో సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

కైకలూరు: అతి పురాతన ఏలూరు రోడ్ చెట్టు భక్తాంజనేయ స్వామి ఆలయ పునఃనిర్మాణానికి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) శనివారం శంకుస్థాపన చేశారు. నూతన ఆలయాన్ని నిర్మించాలని భక్తుల కోరడంతో ఎమ్మెల్యే తనయుడు శ్యామ్ ఫణికుమార్ నూతన ఆలయ నిర్మాణానికి ముందుకొచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ ఉపాధ్యక్షుడు జంపన కొండరాజు, శ్యామలాంబ, రామలింగేశ్వరస్వామి దేవస్థానాల చైర్మన్లు గుర్రం రాంబాబు, బూరుబోయిన మోహనరావు, ప్రముఖులు కురేళ్ళ మురళీకృష్ణ, కరేటి శివకృష్ణ, బుర్ల సత్యనారాయణ, నిమ్మల సాయి, తలారి సత్యనారాయణ, తులసి పూర్ణ, పంజా నాగు, సమయం అంజిబాబు, బుసనబోయిన శ్రీను, చేకూరి కృష్ణ రాజు, నాగిరెడ్డి కొండ, ములగపాటి గుర్రాజు, బోయిన రామకృష్ణా, దుర్గారావు, ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

- ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్
- భట్లపెనుమర్రులో గడప గడపకు మన ప్రభుత్వం

భట్లపెనుమర్రు (మొవ్వ): అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లగా ప్రభుత్వం పనిచేస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. శనివారం మొవ్వ మండలం భట్లపెనుమర్రు సచివాలయ పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కైలే అనిల్ గ్రామంలో పర్యటించారు. గడప గడపకూ వెళ్లి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటూ.. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఏ మేరకు లబ్ధి చేకూరుతుందో వివరించారు. ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికై అధికారులకు సూచనలిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసి ప్రజా సమస్యలను తమ సమస్యలుగా భావించి సత్వర పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పథకాలను కుల, మత, పార్టీ, ఏ ఇతర వర్గ తారతమ్యాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా అమలు చేస్తూ దేశ రాజకీయాల్లో చెరగని ముద్రవేసుకున్న ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారన్నారు. ప్రధానంగా గ్రామాల్లో రహదారులు, అంతర్గత రహదారులు వేయాలంటూ ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ, ఎంపీపీ కొండేటి ఇందిర, సర్పంచ్ మట్టా ఇందిర, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి. సుధా ప్రవీణ్, నాయకులు అంగడాల నగేష్, చెలసాని వెంకట రత్నం, కొండేటి చందు, కొండమంచిలి నాంచారయ్య, పెనుమచ్చు యేసురత్నం, అంగడాల సుబ్బారావు, గొరిపర్తి వీర వెంకటేశ్వరమ్మ, షేక్ మస్తాన్‌వలి పాటు పలుగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పార్టీనాయకులు, పంచాయతీ పాలకమండలి సభ్యులు, వలంటీర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

కుట్టు శిక్షణ తరగతులు ప్రారంభం

గుడివాడరూరల్: మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీపీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టైలరింగ్ షాప్‌ల నిర్వహణ వల్ల కుటుంబానికి ఆర్థిక భరోసాగా ఉంటుందన్నారు. మొదటి బ్యాచ్ 20 మందికి 15 రోజులు శిక్షణ ఉచితంగా ఇస్తారన్నారు. అనంతరం బ్యాచ్‌ల వారీగా శిక్షణ ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, ఎంపీడీవో అనగాని వెంకటరమణ, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తోట నాగమునిమ్మ, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గద్దే వెంకట రామాంజనేయులు (రాము), వెలుగు ఏపీఎం డి.సాంబశివరావు, మండల పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, వెలుగు కార్యాలయ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళలు పాల్గొన్నారు.



కుట్టు శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్న ఎంపీపీ పుష్పరాణి, పక్కన జెడ్పీటీసీ రామకృష్ణ

క్రీడాదుస్తులు అందజేత



మండవల్లి: కానుకొల్లు జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు రూ.10 వేలు విలువగల 15 జతల స్పోర్ట్స్ డ్రెస్‌ను కైకలూరుకు చెందిన ఎన్ఆర్ఐ మానికొండ సుబ్బరాజు శనివారం పంపిణీ చేశారు. హెచ్‌ఎం ఎస్‌వై మాధవకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు. స్పోర్ట్స్ డ్రెస్‌ను బహూకరించిన సుబ్బరాజుకు ధన్యవాదాలు తెలిపారు. పీడీ సత్యనారాయణ, శ్యామ్‌ప్రసాద్, బ్రహ్మానందం, మూర్తి, శివకుమార్, ఖిజార్ తదితరులు పాల్గొన్నారు.

పీఎం బీమా పథకాలతో మేలు

మండవల్లి: రెండు పీఎం బీమా పథకాలకు ఏడాదికి రూ.456 చెల్లించి, కష్ట సమయంలో రూ.2 లక్షల వరకు ప్రయోజనం పొందవచ్చని స్థానిక ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు అన్నారు. కానుకొల్లు గ్రామ సచివాలయంలో ప్రధానమంత్రి సామాజిక భద్రతా పథకాలపై, ఐక్య వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం సర్పంచ్ ఎస్.థామస్ అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ దుర్గారావు మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలను పేద, మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండేవిధంగా అతి తక్కువ ప్రీమియంతో తీసుకురావడం జరిగిందన్నారు. పీఎం జేజేబీవైకు ఏడాదికి రూ.436, పీఎంఎస్‌బీవై పథకానికి ఏడాదికి రూ. 20, రెండూ కలిపి ఏడాదికి రూ.456 చెల్లించి రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకూ బీమా పొందవచ్చన్నారు. ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, మండల అధ్యక్షుడు టి.అప్పారావు, బ్యాంకుమిత్ర జి. మహాలక్ష్మి, ఝాన్సీరాణి, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇండియన్ బ్యాంకు మేనేజర్ దుర్గారావు

ఓటర్ల జాబితాలో సవరణలకు అవకాశం

గుడివాడ టౌన్: గుడివాడ నియోజక వర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద సవరించిన ఓటర్ జాబితాలు అందుబాటులో ఉన్నట్లు ఆర్డీఓ పి. పద్మావతి తెలిపారు. శనివారం ఆమె మున్సిపల్ కమిషనర్ వి. మురళీకృష్ణతో కలిసి పలు పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 4, 5 తేదీలు, డిసెంబర్ 2, 3 తేదీలలో ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్‌ల జాబితాతో పాటు బూత్ లెవల్ ఆఫీసర్లు కూడా అందుబాటులో ఉంటారన్నారు. ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాల వద్ద తమ ఓటు వివరాలను తెలుసుకోవచ్చన్నారు. వీటిలో మార్పులు, చేర్పులకు అవకాశం ఉందన్నారు. ఆయా ప్రాంతాల్లో ఓటు నమోదుకాని వారు ఉంటే ఓటు నమోదు చేసుకోడానికి కూడా పోలింగ్ కేంద్రాల్లో వెసులుబాటు కల్పించామన్నారు. ఓటరు తన ఓటును పోలింగ్ కేంద్రం మార్పు, నియోజకవర్గం మార్పు చేసుకునే వెసులుబాటు కూడా ఉన్నందున ఓటర్లు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

మొవ్వ: మండలంలోని ప్రత్యేక ఓటర్ల నమోదు కేంద్రాలను తొలి రోజైన శనివారం తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్ పరిశీలించారు. మండల పరిధిలోని వేములమడ, కోసూరు, కాజ గ్రామాల్లోని కేంద్రాలను పరిశీలించి పోలింగ్ అధికారులకు పలు సూచనలు అందించారు. నూతన చేర్పులతో పాటు మార్పులు, తొలగింపులపై ఆధారాలను పరిగణలోకి తీసుకుని ఏ విధమైన వివాదాలకు తావు లేకుండా నమోదు చేసుకోవాలని సూచించారు.

పామర్రు: మండలంలోని పసుమర్రు, పెరిశేపల్లి, పామర్రు గ్రామాలలోని పోలింగ్ బూత్‌లను శనివారం పామర్రు తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి పరిశీలించారు. 18 ఏళ్లు నిండి అర్హత గల ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశాన్ని కల్పించిందన్నారు. మండలంలోని 57 పోలింగ్ బూత్‌లలో ఆదివారం కూడా స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. చేర్పులు మార్పులు, కొత్త ఓటర్ల తమ దరఖాస్తులను స్థానిక పోలింగ్ బూత్‌ల వద్ద అందజేయాలని అన్నారు. ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎన్నికల అసిస్టెంట్ రాము, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

మండవల్లి: పోలింగ్ కేంద్రాల్లో ఆదివారం ఉదయం 10 నుంచి 5 గంటల లోపు కొత్త ఓటు నమోదుకు అర్జీలు స్వీకరిస్తున్నట్లు వీఆర్వో కమల హసన్ పేర్కొన్నారు. స్థానిక ఎంపీపీ-1 స్కూల్‌లోని పోలింగ్ కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు, పైబడిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు నమోదుకు ఆధార్‌కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటో, వయసు నిర్ధారణ ధ్రువీకరణ పత్రం అందజేయాలని పేర్కొన్నారు.

ఓటు నమోదు చేసుకోండి

ముదినేపల్లి రూరల్: మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. వచ్చే జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు పూర్తయినవారికి ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. ఈ మేరకు పలు కేంద్రాల్లో అర్హులైన వారి వద్ద నుంచి బీఎల్వోలు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కే శ్రీనివాస్ కార్యాలయంలో మాట్లాడుతూ ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఆదివారం, డిసెంబరు 2, 3 తేదీల్లో నిర్వహిస్తామని చెప్పారు. డిసెంబరు 9 వరకు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని, దీనిని మండలంలో అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్డీఓ, కమిషనర్

120 మందికి వైద్య పరీక్షలు



తోట్లవల్లూరు: ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉయ్యూరు రోటరీక్లబ్ అధ్యక్షుడు సీహెచ్‌టీ వెంకటేశ్వరరావు తెలిపారు. రోటరీ కమ్యూనిటీ సర్వీసు ట్రస్టు ఆధ్వర్యాన మండలంలోని వల్లూరుపాలెంలో శనివారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. డాక్టర్ రవికుమార్, డాక్టర్ అనిత 120 మంది రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. కేసీపీ జీఎం సీకే వసంతరావు, రోటరీ కార్యదర్శి నాగ సుబ్రహ్మణ్యం, కేసీపీ ప్రాంతీయ అధికారి రామకోటిరెడ్డి, మాజీ సర్పంచ్ చెన్నుపాటి పూర్ణచంద్రరావు, పెద్దు పిచ్చియ్య, ఆచంట కోటేశ్వరరావు, మాదల బెనర్జీ, చెన్నుపాటి ప్రసాదరావు, కేసీపీ వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

9 నుంచి 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి'

గుడివాడరూరల్: ఈనెల 9వ తేదీ నుంచి నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ పేర్కొన్నారు. ఆయన స్వగృహంలో శనివారం మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన దొండపాడు, 10న బిళ్లపాడు, 14న రామనపూడి, 15న శేరీవేల్పూరు, 16న మోటూరు, 17న శేరీగొల్వేపల్లి, 20న కల్వపూడి అగ్రహారం, 22న వలివర్తిపాడు, 23న లింగవరం గ్రామాల్లో నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఆయా గ్రామాల్లోని సచివాలయ పరిధిలోని ప్రజలకు ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలనే విషయాలను ఈ సదస్సుల ద్వారా గ్రామస్తులకు అర్థమయ్యే విధంగా వివరిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేలా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఇప్పటి నుంచే పని చేయాలని ఆయన కోరారు.

ఆరోగ్యానికి పరిశుభ్రత అవసరం

గుడివాడ టౌన్: సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రత అవసరమని లయన్స్‌క్లబ్ ప్రగతి అధ్యక్షుడు వై.రవీంద్రనాథ్ అన్నారు. స్థానిక గురురాజు ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల ఆసుపత్రి ప్రాంగణంలో లయన్స్‌క్లబ్ ప్రగతి, కళాశాల విద్యార్థులు, అధ్యాపకుల ఆధ్వర్యంలో స్వచ్ఛా భారత్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కలు తొలగించి ప్రాంగణం శుభ్రపర్చారు. క్లబ్ సెక్రటరి అన్నే నవీన్, క్లబ్ సభ్యులు ఉపద్రష్ట రాంబాబు, ఆర్ వేణుబాబు, ఎం.వీరశేఖర్, ఎస్. శేషగిరిరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి.శ్రీనివాసరావు, డాక్టర్ రామకృష్ణారావు, ఆర్.లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.



స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న క్లబ్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

ఆర్థిక అక్షరాస్యతపై కళాజాతా



పెదమద్దాలి(పామర్రు): కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెదమద్దాలి పీఏసీఎస్ వద్ద శనివారం డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కళాజాతా నిర్వహించారు. సహకార కేంద్ర బ్యాంక్ అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యాలను, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. పీఏసీఎస్ అధ్యక్షురాలు సుంకర శిరీష, సొసైటీ సీఈవో తోలేటి రవి సత్యప్రసాద్, సుంకర శ్రీధర్ పాల్గొన్నారు.

బాధితులకు రెడ్ క్రాస్ చేయూత

కాజ(మొవ్వ): అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొవ్వ శాఖ శనివానం నిత్యావసరాలను, ఆర్థిక సహాయాన్ని అందజేసింది. ఇటీవల కాజ గ్రామంలో పీ అంకమ్మ గృహం దగ్ధమవగా ఆ కుటుంబానికి వంటసామగ్రి, వడ్డన సామాన్లు, హైజనిక్ కిట్‌లని, 25 కేజీల బియ్యాన్ని తహసీల్దార్, మండల రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్ అందజేశారు. రవిప్రకాష్ సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయం రూ.2 వేలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, ఉపసర్పంచ్ మందా శ్రీనివాసరెడ్డి రూ.2 వేల వంతున వితరణగా అందజేశారు. సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వరరావు, కోనేరు రాజేంద్రప్రసాద్, జొన్నలగడ్డ హనుమకుమార్, మద్దాలి కామేశ్వరరావు, వీఆర్‌వో రాఘవులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

ఎలకుర్రు(పామర్రు): సచివాలయ ఉద్యోగులు జవాబుదారీగా వ్యవహరించాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని ఎలకుర్రు గ్రామ సచివాలయాన్ని ఆయన శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయం ద్వారా ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాల పట్ల ఆరాతీశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకం అందలేదనే ప్రశ్న తలెత్తకూడదన్నారు. ఉద్యోగులు సమయ పాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను సత్వరమే అమలు పరుస్తూ ప్రజలకు మేలుజరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, గ్రామ సర్పంచ్ పీ ఎస్ మస్తాన్, కార్యదర్శి పద్మశ్రీవేణి, సచివాలయ ఉద్యోగులు సిబ్బంది, వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర విజయవంతం చేయాలి

తమ్మలంపాడు(పెదపారుపూడి): ఈనెల 9వ తేదీన పామర్రు నియోజకవర్గంలో జరిగే సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని తమ్మలంపాడు, మోపర్రు, నాగాపురం, వెంట్రప్రగడ తదితర గ్రామాల్లోని పార్టీ కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చేసిన అభ్యున్నతి గురించి వివరించి బస్సు యాత్రకు తీసుకుని రావాలన్నారు. అనంతరం గ్రామాల్లో పార్టీ మరింత ప్రతిష్టంగా ఉండటానికి తీసుకోవాలన్సిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ గోగం సురేష్, సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, వైఎస్సార్ సీపీ నాయకులు గోళ్ళ సోమేశ్వరరావు, కుమ్మరి రాజేష్, జాపల్లి వెంకట్రావు, జాపల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



ఎలకుర్రు సచివాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

కైకలూరు: విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవాలని పట్టణ సీఐ ఆకుల రఘు చెప్పారు. ఆటపాక శ్రీచైతన్య స్కూల్‌లో విద్యార్థులకు పలు అంశాలపై శనివారం అవగాహన కలిగించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమాలు, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించడం వంటి విషయాలను వివరించారు. అనంతరం నాసా ప్రాజెక్టుకు అర్హత సాధించిన విద్యార్థులకు కిట్స్ అందించారు. స్కూల్ ప్రిన్సిపాల్ సురేంద్ర, ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది



మాట్లాడుతున్న సీఐ రఘు

సంక్షిప్త వార్తలు

రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

తోట్లవల్లూరు: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పోలీసులకు పట్టుబడిన ఘటన మండలంలోని వల్లూరుపాలెంలో జరిగింది. ఎలాంటి అనుమతులు లేకుండా రొయ్యూరు, వల్లూరుపాలెం నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను శనివారం వేకువజామున పట్టుకున్నట్లు ఎస్ఐ పి. విశ్వనాథ్ తెలిపారు. పట్టుబడిన ట్రాక్టర్లను తహసీల్దార్ కార్యాలయానికి అప్పగించినట్లు ఆయన తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

తోట్లవల్లూరు: పేకాట శిబిరంపై పోలీసులు దాడి జరిపి పలువురు జూదరులను అదుపులోకి తీసుకున్న ఘటన మండలంలోని ఐలూరు శివారు కనిగిరిలంకలో జరిగింది. గ్రామానికి సమీపంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్ఐ పి.విశ్వనాథ్ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం దాడి జరిపారు. ఈ దాడిలో తొమ్మిది మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.71,250 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

డ్రెయిన్ల పూడికతీత

కైకలూరు: డ్రెయిన్ల పూడికతీత పనులు కైకలూరులోశరవేగంగాజరుగుతున్నాయి. సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి ఆదేశాలతో కైకలూరు 9, 10 వార్డుల్లో డ్రెయిన్లలో చెత్త, మట్టిని జేసీబీ యంత్రంతో శనివారం తొలగించారు. జూనియర్ అసిస్టెంటు శ్యామలరావు పర్యవేక్షించారు.

600 మందికి అన్నదానం

కైకలూరు: దివంగత వంగవీటి మోహనరంగా జయంతి ఉత్సవాల్లో భాగంగా కైకలూరు గాంధీబొమ్మ సెంటర్ వద్ద రంగా విగ్రహానికి శనివారం స్థానిక కాపు సంఘ నేతలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సేన దినపత్రిక ఎడిటర్ అద్దంకి వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 600 మందికి అన్నసమారాధన శనివారం జరిగింది. ఎంపీటీసీ సభ్యుడు మంగినేని రామకృష్ణ, 2వ వార్డు సభ్యుడు సమయం వీరాంజనేయులు దాతలుగా వ్యవహరించారు.

లిల్లీ పూల తోటల పరిశీలన

తోట్లవల్లూరు: లిల్లీ పూల సాగులో తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే లిల్లీ పూల సాగు లాభదాయకంగా ఉంటుందని జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి జొన్నలగడ్డ జ్యోతి తెలియజేశారు. మండలంలోని పాములలంక రైతు భరోసా కేంద్రంలో లిల్లీ పూల సాగుపై శనివారం ఆమె అవగాహన కలిగించారు. లిల్లీ సాగుకు తీసుకోవాల్సిన చర్యలు, యాజమాన్య పద్ధతులు, పెట్టుబడి, తెగుళ్ల నివారణ, మార్కెటింగ్, తదితర అంశాలపై మాట్లాడారు. అనంతరం రైతు పాత్తూరి రవి లిల్లీ పూల తోటను సందర్శించి పరిశీలించారు. రైతు శీలం రమేష్, మండల ఉద్యాన శాఖాధికారి చందు జోసఫ్ సుందరం, హెచ్ఈఓ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీఈఓ మౌనిక, రైతులు పాల్గొన్నారు.

నియామకపత్రాల అందజేత

ముదినేపల్లి రూరల్: గ్రామ వలంటీర్లు సేవా భావంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ అన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ల పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసి నియామక పత్రాలను ఎంపీడీవో పీ మల్లీశ్వరి ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తాడంకి రాజేష్, పేతు రాజా, పేర్ని పృధ్వీ, సిబ్బంది పాల్గొన్నారు.